**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్.సుభాష్ రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ. శంకర్ నారాయణ**

**సి.ఎమ్.ఏ.నెంబరు.120/2015.**

**తీర్పు:**

(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

విద్యావంతులైన VI అదనపు జిల్లా జడ్జి, కడప, మరియు పూర్తి అదనపు భాధ్యులు 2వ అదనపు జిల్లా జడ్జి, ప్రొద్దుటూరు, కడప యొక్క ఓ .యస్.నెం.34/2010 లోని ఐ .ఏ.నెం.1541/2014లో తేది.02-12-2014న జారీ చేసిన ఉత్తర్వు వలన భాధితుడైన దావాలోని ప్రతివాది సివిల్ మిస్లేనియస్ అప్పీలును ఎంచుకొనెను.

2. తేది.17-08-2009 గల ఒప్పందపు ఒడంబడిక యొక్క షరతుల ప్రకారం ఒప్పందము యొక్క అమలును కోరుతూ, పైన చెప్పిన దావాను ప్రతివాది -వాది దాఖలు చేసెను . కడప జిల్లా, జమ్మల మడుగు టౌన్ మరియు కడప జిల్లా మునిసిపాలిటిలో ఉన్న, పెద్ద పసుపుల రోడ్డులో ఉన్నటువంటి నెం.లు 1 మరియు 2, దావా షెడ్యూలు ఆస్తికి అప్పీలుదారుడు యజమాని అనియు , దానినే రూ.70.00 లక్షల ప్రతిఫలమునకు అంగీకరించుచూ వాది పక్షములో, ఆయన క్రయ ఒప్పందమును అమలు పర్చెననునది ప్రతివాదుల యొక్క వ్యాజ్యము .అటువంటి క్రయ ఒప్పందముననుసరించి , ప్రతివాదులు కొంత భాగం చెల్లింపు నిమిత్తం 17-08-2009 నాడే, రూ.16,50,000/- మొత్తమును చెల్లించినారు , మరియు మిగిలిన క్రయ మొత్తమును స్వీకరించుట ద్వారా క్రయ దస్తావేజును అమలు చేయుటకు అంగీకరించియున్నప్పటి దానిని స్వీకరించుటకు అతను విఫలమైనట్లు ఆరోపించబడినది .పైన చెప్పడిన

ఆరోపణపై, పై ద్వారా దాఖలు చేయబడెను , దానితోపాటుగా, 1908, సివిల్ ప్రొసీజర్ కోడ్ , ఆర్డర్ XXXIX నిబంధనలు 1మరియు 2 క్రింద, దావా ఆస్తిని, అన్యాక్రాంతము చేయకుండా, అప్పీలుదారుని ఆదేశించుచూ, తాత్కాలిక నిషేధ ఉత్తర్వును అనుమతించకోరుతూ , మధ్యంతర దరఖాస్తును వేసెను , దానినే, ప్రమాణ పత్రమును దాఖలు చేయుట ద్వారా , అప్పీలుదారుడు ప్రతివాదము చేసెను .ముఖ్యంగా, ఆరోపించబడిన క్రయ దస్తావేజు , అబద్ధపు దస్తావేజని , తప్పుడు కల్పితమని మరియు ప్రతివాదులు ఆరోపించినట్లు తాను ఎటువంటి సొమ్మును తీసుకొనలేదనియు అప్పీలు దారుని యొక్క కేసు.

3. రికార్డులో ఉన్న దరఖాస్తును పరిగణించుచూ , విచారణ న్యాయ స్థానము , దావా పరిష్కరించబడు వరకు వ్యాజ్య –ఆస్థిని అన్యాక్రాంతము చేయుట నుండి నిరోధించుచూ మధ్యంతర నిషేధ ఉత్తర్వును అనుమతిస్తూ , సవాలు చేయబడిన ఉత్తర్వును జారీ చేసినది .దీనిని ఖండిస్తూ ప్రస్తుత అప్పీలు ఎంచుకొనబడినది.

4. సవాలు చేయబడిన ఉత్తర్వు యొక్క పరిశీలన మీదట అందులో కలుగ చేసుకొనుటకు ఎటువంటి చట్ట విరుద్ధత లేక చట్టపరమైన తప్పిదము గాని లేవని , వెల్లడగును.ఆరోపిత క్రయ దస్తావేజు మీద తన సంతకమును , మరియు అమ్మకం సొమ్ములో భాగంగా , రూ.16,5000/– తీసుకొనుటకు, అప్పీలుదారుడు వివాదపర్చుచున్నప్పటికీ , పూర్తి విచారణ తదుపరి మాత్రమే , ఈ అంశమును విచారణ కోర్టు నిర్ణయించవల్సి యు ండును. అప్పీలు పెండింగ్ లో ఉండగా , మధ్యంతర ఉత్తర్వు లేదు , మరియు సవాలు చేయబడిన ఉత్తర్వు ద్వారా విచారణ కోర్టు అనుమతించిన మధ్యంతర నిషేధాజ్ఞ , డిశంబరు, 2014 నుండి, ఇప్పటి వరకు అమలులో ఉన్నది.

5. అంశము యొక్క ఈ అభిప్రాయములో , మరియు హాజరైన ఇరు పక్షముల విద్యావంతులైన, న్యాయవాదుల దావా విచారణతో కొనసాగుటకు సంసిద్ధతను వ్యక్తపర్చినందున , అప్పీలును పరిష్కరించుట సముచితమని మేము తలచుచూన్నాము.

6. అందువలన, విచారణ కోర్టును దావాను వీలైనంత తొందరగా , ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేది నుండి నాలుగు నెలల కాలం లోపుగా పరిష్కరించవలెనని ఆదేశించుచూ సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

7. ఆక్రమములో, ఈ అప్పీలు ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి కూడా ముగించబడినవి.

**ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి**

**ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి**

**09, జూలై 2015**

**గమనిక:**

**1) ప్రతిని ఒక వారము లోపల**

**2) ఆర్డర్ కాపీని మార్క్ చేసి సంబంధిత కోర్టుకు సమర్పించవలెను**